యధేచ్ఛగా మట్టి తరలింపు



- రెవెన్యూ అదుపులో 17టిప్పర్లు,రెండు హిటాచీలు.
- తప్పుడు ప్రచారాలు చెయ్యొద్దన్న ఎమ్మెల్యే థామస్.
- పిర్యాదు చేసిన స్థానికులు, టీడీపీ నేతలు.
- పరిశీలిస్తామన్న కలెక్టర్ సుమిత్ కుమార్

2 లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 27 ఆగస్టు 2025 8 పేజీలు

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా..

ఎ.రామానాయుడు, పి.మురళి,ఎస్. నాగరాజు,కే.శివారెడ్డి, జల్లా విశ్వనాథ్ ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర- తిరుపతి/ చిత్తూరు: తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లాల నుండి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎ.రామానాయుడు, పి.మురళి, ఎస్.నాగరాజు, కే.శివారెడ్డి, జల్లా విశ్వనాథ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల ఒంగోలు లో జరిగిన సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల్లో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ

కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ సమక్షంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా తిరుపతి జిల్లా నుండి ఎ.రామానాయుడు, సీపీఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి, తిరుపతి టౌన్ కార్యదర్శి జల్లా విశ్వనాథ్, చిత్తూరు జిల్లా నుండి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి కే.శివారెడ్డిని

2లో

తిరుమల పవిత్రతను కాపాడటం..

మా ప్రథమ కర్తవ్యం

- ఏడుకొండలను అన్యాక్రాంతం కానివ్వం
- టీటీడీపై విష ప్రచారాన్ని ఖండిస్తున్నాం
- టిటిడి భూములను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించింది మీరు కాదా ?
- దేవలోక్ యాజమాని శ్రీ అజయ్ కుమార్‌ను
- బెదిరించి భూములను బలవంతంగా లాక్కుంది మీరు కాదా ?
- మీ పాలనలో ప్రైవేట్ వ్యక్తులకు భూకేటాయింపులు చేయకపోతే ఈరోజు సమస్యే లేదు కాదా ?
- మా పాలక మండలి ద్వారా
- భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం
- టిటిడి చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు

వార్త 2వ పేజీలో

పేదరిక నిర్మూలన..

సాధ్యమేనా

➔ అధికారులకు శిరోభారంగా మారిన పి4 సర్వే మార్గదర్శకాలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: పేదలను ఉన్నత స్థాయికి తీసుకువస్తామని ప్రచారం చేసుకుంటున్న కూటమి ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు 'పి4' సర్వేతో సాధ్యమేనా... ఈ సర్వే మార్గదర్శకాలు అధికారులకు శిరోభారంగా మారనున్నాయి మండలంలో 28 పంచాయతీలు 14 సచివాలయల కేంద్రాలలో సుమారు 11 వేల పైచిలుక రేషన్ కార్డులు ఉన్నాయి. కూటమీ ప్రభుత్వం పి4 సర్వే తో పేదలను ఉన్నత స్థాయికి తీసుకురావడానికి బంగారు కుటుంబాలుగా ఎంపిక చేయడానికి ధనవంతులను ఎంపిక చేయడం మండల స్థాయి ఉన్నత అధికారులకు శిరోభారంగా మారింది. సత్యవేడు నియోజకవర్గం ప్రత్యేక అధికారి ప్రత్యేక దృష్టి అంతంత మాత్రమే నెలకొంది. ఈ సర్వే ఆగస్టు 19 నాటికి లాంఛనంగా ప్రారంభించడానికి నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ లో దిశానిర్దేశం చేశారు. ఆ మెరకు క్షేత్రస్థాయిలో మండల అధికారులు యుద్ధ ప్రాతిపదికన సర్వేకి పూనుకున్నారు. అధికారికంగా ప్రారంభించాల్సిన సర్వే నిశ్శబ్దం చోటు చేసుకుంది. పి 4 (పబ్లిక్-ప్రైవేట్ -పీపుల్ - పార్టనర్ షిప్) ఎంపిక చేయడానికి కిందా మీద కుస్తీలు పడుతున్నారు. పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ4

2లో

మైనర్ బాలికపై అత్యాచార కేసులో ఇద్దరు నిందితులకు

యావజ్జీవ జైలు

➔ బాధితురాలికి రూ.3 లక్షల నష్టపరిహారం మంజూరు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ :మైనర్ బాలికపై అత్యాచారం కేసులో ఇద్దరు నిందితులు దోషు లుగా తేలడంతో చిత్తూరు జిల్లా పోక్సో ప్రత్యేక కోర్టు కఠిన తీర్పు వెలువరించింది. న్యాయమూర్తి ఎం.శంకరరావు, బుక్కే వెంకటేష్ (34), రాజ మోహన్ నాయక్ (34)లకు (జీవితాంతం) యావ జ్జీవ కారాగార శిక్షను విధించారు. అదనంగా ఏ1కు రూ.17,500, ఏ2కు రూ.13,500 జరిమానా విధించగా, బాధితురాలికి రూ.3 లక్షల నష్టపరిహారం మంజూరు చేశారు.2019 నవంబర్ 24న మదనపల్లి చెందిన

2 లో

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి) మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా ఎ.రామానాయుడు, పి.మురళి, ఎస్.నాగరాజు ,శివారెడ్డి, జల్లా విశ్వనాథ్‌లు మాట్లాడుతూ భవిష్యత్తులో తిరుపతి,చిత్తూరు జిల్లా సమగ్రా భివృద్ధి కోసం, కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై,ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అగ్రభాగాన ఉంటూ పార్టీ బలోపేతానికి,ప్రజాసంఘాల విస్తరణకు మా వంతు కృషి చేస్తామని,మాపై రాష్ట్ర నాయకత్వం నమ్మకం ఉంచి కల్పించిన ఈ అవకాశాన్ని పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు.

పేదరిక నిర్మూలన సాధ్యమేనా

(మొదటి పేజీ తరువాయి) విధానంలో భాగంగా బంగారు(పేద) కటుంబాలను దత్తత తీసుకునేందుకు దాతలు(మార్గదర్శి) ముందుకు రావాలని సత్యవేడు నియోజకవర్గం ప్రత్యేక అధికారి మండల స్థాయి ఎంపీడీఓ సర్వే సిబ్బంది కోరుతున్నారు. ముఖ్యంగా ఒక పేద కుటుంబాన్ని దత్తత తీసుకోవడమంటే వారికి ఆర్థికంగా సాయం చేయాలనే అపోహతో కొందరున్నారు. అది అపోహ మాత్రమే, కానీ సదరు కుటుంబానికి అవసరమైన సలహాలు, సూచనలు, ఆత్మ స్థైర్యం, తదితరాలు అందించి వారినీ బంగారు కుటుంబం గా తీర్చిదిద్దడానికి తమవంతు సాయం చేస్తే సరిపోతుందని కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం. పి4 సర్వే తో పేదరికం పోతుందా...? 'పి4 'విధానం ద్వారా రాష్ట్రంలో పేదరికాన్ని (జీరో పావర్టీ) సమూలంగా నిర్మూలిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి బంగారు నాయుడు చెబుతున్నారు. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది, పేదరికంలో అటు అడుగున ఉన్న 20 శాతం పేదలను దత్తత తీసుకుంటే పేదరికం నిర్మూలించబడుతుందంటున్నారు. ముఖ్యమంత్రి పిలుపుకు స్పందించి దత్తత తీసుకోవడానికి సంపన్నులు ఎవరు ముందుకు రావడం లేదు. మండలంలో ఎంతోమంది విదేశాలలో స్థిరపడిన ఎన్.ఆర్.ఐ లు డాక్టర్లుతో పాటు మరెందరో పక్క రాష్ట్రాలలో వివిధ రకాల సంపన్న స్థితి ఉద్యోగాలలో స్థిరపడిన వాళ్ళు ఉన్నారు. సాఫ్ట్వేర్ రంగంలో లక్షల్లో జీతాలు తీసే స్థితిమంతులు ఉన్నప్పటికీ- పి 4 సర్వేకు మద్దతు ఇవ్వలేకపోతున్నారు. కారణం వారి జీతాలకు తగిన విధంగా ఈ.ఎం.ఐ పద్ధతులు కొంత మేరకు జీతాల నుండి (ఈ ఎం ఐ) ఖాతాలకు రుణం వెల్లి పోతుంది. అధికార యంత్రాంగాన్ని కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నప్పటికీ కొంతమంది విమర్శకులు పేదరికం నిర్మూలించడం ఇంత తేలికైన వ్యవహారమా... అంటూ పలు దుకాణాల వద్ద పెదవి విప్పుతున్నారు. ఈ సర్వే, పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్, పార్టనర్ షిప్, ప్రభుత్వం, ప్రవేటు, కంపెనీలు, ప్రజలు కలసి భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చెప్తున్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారు అన్న ఉద్దేశంతో ప్రజలను మభ్య పెట్టేందుకు కనుక్కున్నదే ఈ పి4 విధానం. 2047 నాటికి వికసిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజనరీలో భాగంగా ముఖ్యమంత్రి ఈ 'పి4' కు మరో కొత్త భాష్యం చెప్తున్నారు. ప్రజలు పబ్లిక్ దాతలు (ఫిలాంత్రపిక్) పార్టనర్ షిప్ అంటున్నారు. దారిద్రరేఖ కింద ఉన్న 20 శాతం పేదలను అత్యున్నతము ఇంకా ఉన్న 10 శాతం సంపన్నులు దాతృత్వం ద్వారా పేదరిక నిర్మూలన సాధ్యం మంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వారిని కుటుంబ సభ్యులు ఎవరైనా ఆదాయం పనులు చెల్లిస్తున్న వారిని, గ్యాస్, విద్యుత్, నాలుగు చక్రాల వాహనం, 5 ఎకరాల పైబడి భూమి ఉన్న వారు పేదరికంలోకి అర్హులు కాదని ఈ సర్వే నివేదికలో ప్రాథమికాంశం. మండలంలో సుమారు 11వేలు రేషన్ కార్డుదారులు ఉన్నప్పటికీ ఎస్సీ ఎస్టీ జనాభా సుమారు 6000 పై చిలుక ఉన్నారు. ఎంపిక చేసింది మాత్రం 1153 కుటుంబాలను సర్వే ద్వారా గుర్తించారు. 242 మంది మార్గదర్శకులను ఎంపిక చేశారు. అత్యధిక పేదరిక జనాభా కలిగిన మండలం గా ఉన్నప్పటికీ ఈ సర్వేలో మాత్రం కుదించబడినది. సర్వే తూతూ మంత్రంగా జరిగిందా. మొక్కుబడిగా జరిగిందన్న విషయంపై పలువురు చర్చిస్తున్నారు. మండలంలో అటవీ ప్రాంతానికి దగ్గరగా జీవిస్తున్న గిరిజన కాలనీలు మొక్కల చేను, చలం వారి ఇండ్లు, ఓటివానిగిరిజన కాలనీ లు మరికొన్ని దళితవాడలలో ఆకలి కేకలతో అల్లాడుతున్నారు. దేశ విదేశాల్లో వివిధ రాష్ట్రాల్లో ఉన్నత స్థితిలో జీవిస్తున్న వారు ఈ పేదలను ఎంచుకొని వారికి వారి అవసరాలను తీర్చాల్సిన బాధ్యతలు వారికి అప్పగించి.దాతృత్వాన్ని చాటుకుని పేదరికం నుండి విముక్తి చేస్తే సరిపోతుందాని పలువురు విమర్శలు చేస్తున్నారు. దానధర్మాలతో పేదరికం అంతం కాదంటూ పలువురు అంటున్నారు. పేదరిక నిర్మూలన కోసమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలు ప్రకటించి వేల కోట్లు కేటాయిస్తున్న అది ఎందుకు అంతం కావడం లేదు? ప్రశ్న తలెత్తుతున్నది. పేదరిక నిర్మూలన అనేది దాతల సహాయంతో, ప్రభుత్వాల అరకొర పథకాలతో పరిష్కారమయ్యే సమస్య కాదన్నది జగమెరిగిన సత్యం. పేదరికం శాశ్వతంగా నిర్మూలించబడాలంటే ఈ వ్యవస్థను సమూలంగా మార్చడమే పరిష్కారం. ఈ వాస్తవాన్ని ప్రజలు గమనించకుండా మభ్య పెట్టేందుకు పాలకులు ఇలాంటి జిమ్మిక్కులు చేస్తున్నారు. అందులో చంద్రబాబు నాయుడు సిద్ధహస్తుడని పలువురు విమర్శకులు అంటున్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కారణంగా చెబుతూ వచ్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు పేదల దత్తత అంటున్నారు. గతంలో జన్మభూమి పేరుతో గ్రామాల దత్తత, ఇప్పుడు పేదల దత్తత.. సంక్షేమ పథకాలు పాత విధించడం కోసమే భ్రమపరిచేమాటలకే సరిపెడుతున్నారు. ఈ సర్వే చేయడానికి మండల స్థాయి అధికారులు శిరోభారంగా వ్యవహరిస్తున్నారు. ఏది ఏమైనా మండలంలో అధిక సంఖ్యలో పేదలు ఉన్నారు వారిని కూడా బంగారు కుటుంబంలో చేర్చడానికి క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

యావజ్జీవ జైలు

(మొదటి పేజీ తరువాయి) 16 ఏళ్ల మైనర్ బాలిక తిరుమల దర్శనం ముగించుకుని తిరుచానూరు వెళుతుండగా నిందితుడు వెంకటేష్ లిఫ్ట్ ఇచ్చినట్లు నటించి, తన మోటాం సైకిల్‌లో ఎక్కించుకున్నాడు. కానీ గమ్యానికి తీసుకెళ్ల కుండా, ముళ్లపూడి గ్రామం సమీపానికి తీసుకెళ్లి రాజమోహన్ నాయక్‌తో కలిసి బాలికపై అత్యా చారం చేశాడు. అనంతరం బాధితురాలు ప్రాణభ యంతో అరుస్తూ రోడ్డుపైకి పరుగెత్తడంతో, అటుగా వెళుతున్న ప్రజలు స్పందించి బాలికను ఏం జరిగింది అని అడుగుతున్న దృశ్యాన్ని చూసి నిందితులు పరారయ్యారు. తరువాత బాలిక తన తల్లి సహాయంతో తిరుచానూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ప్రత్యేక ప్రజా అభియోజకురాలు వి. మోహనకుమారి నిందితులపై బలమైన వాదనలు వినిపించగా, కోర్టు లైసన్ ఆఫీసర్ గిరీష్ కీలక సాక్షులను సమర్పించారు. చివరగా నిందితులపై నేరం నిరూపితమవడంతో న్యాయమూర్తి కఠిన శిక్ష విధించారు. ఈకేసులోవిశేషప్రతిభకనబరిచినస్పెషల్‌పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌వి.మోహనకుమారి , లైసన్ ఆఫీసర్ గిరీష్‌లను తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అభినందించారు.

యథేచ్ఛగా మట్టి తరలింపు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ఎస్ఆర్ పురం మండలం 52 కాన్నికాపురం రెవెన్యూ లెక్కదాఖల లో సర్వే నంబర్ 109 కమ్మరాయినిగుట్ట నుంచి అక్రమంగా అనుమతులు లేకుండా గ్రావెల్ తమిళనాడు కు తరలిస్తున్నారని మంగళవారం స్థానికులు రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేసారు.ఈ క్రమంలో తహసిల్దార్ లోకనాధ పిళ్ళై తన సిబ్బందితో వెళ్లి తరలింపు చేస్తున్న సుమారు 17 వాహనాలు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మట్టి తమిళనాడు కు అక్రమంగా తలిస్తున్నారని,స్థానిక టిడిపి నాయకుల అండదండలు ఉన్నాయని వారి కనుసన్నల్లోనే జరుగుతోందని షోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.ఈ విషయం పై స్థానిక ఎమ్మెల్యే మట్టి తరలింపుకు అనుమతులు ఉన్నాయని, అభివృద్ధి పనుల నిమిత్తం వాడుతున్నారని అన్నారు. అనవసరంగా తప్పుడు ప్రచారాలు చేయొద్దని షోషల్ మీడియా లో ప్రకటన చేశారు.అయితే తహసీల్దార్ లోకనాధ పిళ్ళై మాట్లాడుతూ మట్టి తరలిస్తున్న వాహనాలు అదుపులోకి తీసుకున్నామని సరైన రికార్డులు సమర్పిస్తే వదిలేస్తామని,లేకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు.మట్టి తరలింపు పై ఓ టిడిపి నాయకుడు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు రాతపూర్వకంగా పిర్యాదు చేసిన నేపధ్యంలో పరిశీస్తామని తగు చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు వివరించారు

మా ప్రథమ కర్తవ్యం

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమల పవిత్రతను కాపాడుతూ, సప్తగిరులను ఆనుకుని ఉన్న భూములను అన్యాక్రాంతం కానివ్వమని, ఆ భూమిని భక్తుల సౌకర్యాల కోసం వినియోగించనున్నట్లు టీటీడీ చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి అతిథి భవనంలో మంగళవారం సాయంత్రం టీటీడీ చైర్మన్, బోర్డు సభ్యులు శ్రీ జి.భాను ప్రకాష్ రెడ్డి, శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి, శ్రీమతి పనబాక లక్ష్మి, టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మంలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.టిటిడి మీద చేస్తున్న విష ప్రచారపు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. హిందూ బంధువులకు మీడియా ద్వారా వాస్తవాలు తెలియజేస్తున్నా...2008లో పిపిపి ద్వారా 30.32 ఎకరాల టూరిజం ల్యాండ్ ను దేవలోక్ కు ఇవ్వాలని ఎంవోయూ చేసుకున్నారు. 2011న ఇంటర్నేషనల్ బెడ్డింగ్ ప్రాసెస్ ద్వారా ఎల్.ఓ.ఐ ద్వారా దేవలోక్ కేటాయింపు, 2014న ఆ భూమిని దేవలోక్ కు టూరిజం శాఖ కేటాయింపు, 2021 ఏడాదిలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎన్విరాన్ మెంట్ క్లియరెన్స్ ఇవ్వగా, గత ప్రభుత్వం 20 ఎకరాల భూమిని ముంతాజ్ హెూటల్ కు, మరో 5 ఎకరాలు మేడా ప్రాజెక్ట్ కు కేటాయించారని తెలిపారు. ముంతాజ్ హెూటల్ కు భూములు కేటాయించడంపై అప్పట్లో పెద్ద ఎత్తున హిందూ సంఘాలు ధర్నాలు, నిరసనలు చేపట్టారని గుర్తు చేశారు. 18.11. 2024 లో టిటిడి బోర్డు రెండో అంశం క్రింద సదరు అంశాన్ని చర్చించి ముంతాజ్ హెూటల్ కు ఇవ్వడం సబబు కాదని తీర్మానం చేసి గవర్నమెంట్ కు పంపామన్నారు. మార్చి 21న ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల వచ్చిన సందర్భంలో ఈ అంశంపై చర్చించి సదరు 25 ఎకరాలతో పాటు మిగిలిన భూములను కలిపి మొత్తం 50 ఎకరాల భూమిని టిటిడి తీసుకోవాలని నిర్ణయించిందన్నారు. ముంతాజ్ హెూటల్ వారితో స్వయానా ముఖ్య మంత్రి చంద్రబాబు సంప్రదింపులు చేసి మరోచోట రోడ్డుకు అటు వైపు స్థలం కేటాయించేందుకు అంగీకరించేలా ఒప్పించారని తెలిపారు. ముంతాజ్ హెూటల్ నిర్మాణానికి ఇప్పటికే రూ. 30 కోట్లు ఖర్చు చేశామని మొండికేయడంతో ముఖ్యమంత్రి గారు జోక్యం చేసుకుని స్థలం మార్పిడికి అంగీకరించేలా చేసారన్నారు. దీనికి సంబంధించి స్థలం మార్పిడి అంశం ప్రాసెస్ లో ఉండగానే కొంత మంది ఉద్దేశ్య పూర్వకంగా రోజుకో విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. టూరిజం ల్యాండ్ ను ముంతాజ్ హెూటల్ కు కేటాయించింది మీ పాలనలో కాదా అని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు ప్రశ్నించారు. టిటిడి భూములను ప్రైవేట్ వాళ్లకు ఇచ్చింది మీరే కదా, టిటిడి భూములను మీ పాలనలో ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వకపోతే ఈ రోజు ఈ సమస్యే ఉండేది కాదు కదా, తప్పులన్నీ మీరు చేసి సిబిఐ విచారణ కోరడం హాస్యాస్పదం అని తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులను ఒకటే కోరుతున్నా, నూతన పాలక మండలి వచ్చాక భక్తుల సౌకర్యాలు కల్పించాలనే ధ్యాస తప్ప మరో ఆలోచనే తమకు లేదని, అయినా టిటిడి మీద స్వప్రయోజనాల కోసం విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. నిజమైన శ్రీవారి భక్తులు ఎవరూ పదే పదే తిరుమల పవిత్రను పలుచన చేసి మాట్లాడరని హితవు పలికారు.దేవలోక్ యాజమాని శ్రీ అజయ్ కుమార్ ను బెదిరించి సదరు స్థలాన్ని స్వాధీనం చేసుకున్నది వాస్తవం కాదా అన్నారు. శ్రీ అజయ్ కుమార్ సైతం అప్పటి బెదిరింపులపై ఫిర్యాదు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. శ్రీ అజయ్ కుమార్ అప్పట్లో ఫిర్యాదు చేసిన ప్రతులను మీడియాకు పంపిణీ చేశారు.రోడ్డుకు ఎదురుగా ఉన్న భూమిని టూరిజం శాఖకు కేటాయించేందుకు తాజా టిటిడి బోర్డు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. టిటిడి బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వ ఆమోదం కోసం పంపామన్నారు. దీనికి సంబంధించిన ఫైల్ ప్రాసెస్ లో ఉందన్నారు. వాస్తవాలు ఇలా ఉండగా సదరు అంశంపై శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి రోజుకో విధంగా వక్రీకరించి మాట్లాడుతున్నారన్నారు. టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, 2019 నుండి 2024 వరకూ హిందూ వ్యతిరేక ప్రభుత్వం రాజ్యమేలిందని, శ్రీవారి పరకామణిలో అవినీతి జరిగితే దొడ్డిదారిన లోక్ అదాలత్ లో కేసు పరిష్కరించుకోవడం చూస్తే వారి చిత్తశుద్ధి ఏపాటితో అర్థమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి పరకామణిలో అవినీతి కేసును తిరిగి దర్యాప్తు చేయిస్తామన్నారు. రాజకీయ నిరుద్యోగిగా మారిన టిటిడి మాజీ ఛైర్మన్ శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి తన నోటిని అదుపులో పెట్టుకోవడం మంచిదని హితవు పలికారు.బోర్డు సభ్యులు డాలర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, ముంతాజ్ హెూటల్ అంశం తెర మీదకు తెచ్చిందే గత ప్రభుత్వం హయాంలో అని తెలిపారు. దేవలోక్ యజమాని శ్రీ అజయ్ కుమార్ తన వద్దకు వచ్చి వారి బాధ వెళ్లగక్కున్నారన్నారు.బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి మాట్లాడు తూ, ప్రతిపక్షాలు టీటీడీ బోర్డుపై ఎటువంటి ఆరోపణలూ చేసే అవకా శం లేక వారి పాలనలో జరిగిన తప్పులను ప్రస్తుత బోర్డు చేసినట్లు బురద చల్లుతున్నారన్నారు. టిటిడి ఛైర్మన్, పాలక మండలి భక్తులకు విశేష సేవలు అందిస్తుందని చెప్పారు.

స్క్రీన్ అవార్డ్స్ 2025 ఒక సాంస్కృతిక మైలురాయి

విశాలాంధ్ర- తిరుపతి : భారతదేశంలోని సినిమా, కథల అత్యంత ప్రసిద్ధ వేడుకలలో ఒకటైన స్క్రీన్ అవార్డ్స్ 2025 ధైర్యమైన పునఃరూపకల్పనను యూట్యూబ్ లో ఆవిష్కరించడానికి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ గర్వంగా ఉంది.ఇది మరొక అవార్డుల కార్యక్రమం మాత్రమే కాదు. స్క్రీన్ అవార్డ్స్ 2025 సంపాదకీయ విశ్వసనీయత, సాంస్కృతిక వారసత్వం, డిజిటల్ పరిధి శక్తివంతమైన సమ్మేళనాన్ని సూచిస్తుంది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ జర్నలిజం-ఫస్ట్ ఎథోస్ మద్దతుతో, అవార్డులు సమగ్రత, యోగ్యత ద్వారా నిర్వచించబడతాయి. విజేతలను స్క్రీన్ అకాడమీ ఎంపిక చేస్తుంది - నిజమైన శ్రేష్ఠతను గుర్తించడానికి కట్టుబడి ఉన్న ప్రశంసలు పొందిన చిత్రనిర్మాతలు, కళాకారులు మరియు సాంస్కృతిక స్వరాల స్వతంత్ర, లాభాపేక్షలేని సంస్థ.ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ గోయెంకా మాట్లాడుతూ “భారతీయ సినిమా కలెక్షన్లకు మించి సృజనాత్మకతను జరుపుకునే వేదికకు అర్హమైన దని అన్నారు.

ఆగస్టు 29న శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రి 75వ వర్ధంతి

విశాలాంధ్ర- తిరుపతి : శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రి 75వ వర్ధంతి ఆగస్టు 29వ తేదీ తిరుపతిలోని శ్వేత భవనం ప్రాంగణంలో జరుగనుంది. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు శ్వేత భవనం ఎదుట గల ఆయన విగ్రహానికి టీటీడీ అధికారులు పుష్పాంజలి ఘటిస్తారు. అనంతరం అన్నమాచార్య కళామందిరంలో శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రి సంస్మరణ సభ నిర్వహిస్తారు. మరుగున పడిన అన్నమయ్య సాహిత్యాన్ని శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రి వెలుగులోకి తెచ్చారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION): PUTTUR

E.P.No. 8 of 2025
O.S.No. 54 of 2015

Between:
D.Muralikrishna Reddy ... Petitioner/D.Hr
and
B.Krishnamurthy (died) & others ...Respondents/J.Drs.

NOTICE TO JUDGEMENT DEBTORS NO.2 TO 5. BY WAY OF PUBLICATION

To
J.DR NO.2. B.Neela, W/o Late. B.Krishnamurthy,
J.DR NO.3. B.Ashok, S/o Late. B.Krishnamurthy,
J.DR. NO.4. B.Pradeep, S/o. Late. K.Krishnamurthy,
J.DR NO.5. B.Renuka, W/o Murali, D/o Late. B.Krishnamurthy.
All are residing at Thoruru Village, and Post, Puttur Mandal, Tirupati Dist.,

Sirs,
Please take notice that, the Decree holder has filed Execution petition as per Decree, for sale the EP schedule mentioned property, against the Judgment debtors, through this Hon'ble court, The Hon'ble court has ordered for Order 21, Rule 22 Notice to the J.drs No.2 to 5 in the above EP and the same is posted to 10-09-2025 for the appearance of J.Drs No.2 to 5, and you are directed to appear on that day i.e., 10-09-2025 at 10.30 a.m. before the Hon'ble Senior Civil Judge's court Puttur, either in person (or) through an Advocate and file your objections, if any you have fail to appear on that day, the matter will be decided exparte against you, and next step will be order in the E.P. This is the order of this Hon'ble court.

Sri GALI RAMESH, B.Com, B.L.,
Sri P.Lakshmi Narayana., B.A., B.L.,
Advocates for DHR, Puttur.

వినాయక చవితి సంతోషంగా నిర్వహించుకోండి

– కలవగుంట భరత్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజలందరూ వినాయక చవితి పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి నియోజక వర్గ ప్రజలందరికీ కలవగుంట భరత్ రెడ్డి ప్రత్యేకంగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేశారు. ఇక వినాయక చవితి పురస్కరించుకుని ప్రజలు పర్యావరణ హితమైన.. ప్రకృతికి దగ్గరైన మట్టితో చేసిన వినాయక స్వామి వారి ప్రతిమలను పూజిస్తే అందరికీ మంచిదన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, హానికర రంగులతో కూడిన విగ్రహాలను పూజకు వినియోగించవద్దన్నారు. వీటిని చెరువుల్లో నిమజ్జనం చేయడం ద్వారా జల చరాలతో పాటు... పర్యావరణానికి హాని కలుగుతుందని కలవగుంట భరత్ రెడ్డి హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి ప్రతిమలు మంచివన్నారు.

మట్టి గణపతిని పూజించండి - పర్యావరణాన్ని కాపాడండి

ప్లకార్డులతో అవగాహన కల్పించిన స్కౌట్స్ అండ్ గైడ్స్

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తొండమనాడు పీఎంశ్రీ జడ్పీ హైస్కూల్లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు మట్టి గణపతిని పూజించండి... పర్యావరణాన్ని కాపాడండని ప్లకార్డులతో స్కౌట్స్ అండ్ గైడ్స్ అవగాహన కల్పించారు. మట్టి గణపతిని పూజించడం వలన కలిగే లాభాలను విద్యార్థులకు వివరిస్తూ, వారిచే మట్టి వినాయక విగ్రహాలను చేయించి, పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. కృష్ణయ్య, స్కౌట్ మాస్టర్ జయసింహ, గైడ్ కెప్టెన్ పి. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా రేణుకాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట, మహాకుంభాభిషేకం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: మండలంలోని గుంటకిందపల్లి గ్రామంలో వయ్యాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రేణుకా పరమేశ్వరి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట, మహాకుంభాభిషేకం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ పూజలకు శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆయనకు నిర్వాహకులు, గ్రామస్థులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక హెూమ పూజల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణమూర్తి, మావలపల్లి వెంకటేష్‌నాయుడు, శ్రీవారి సురేష్, పసల కృష్ణయ్య, ఆవుల శ్రీనివాసులు, అంకయ్య, చందు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

1న వరసిద్ధునికి ముక్కంటి పట్టు వస్త్రాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కాణిపాకంలో వెలసిన వరసిద్ధి వినాయకస్వామికి వచ్చే నెల 1వ తేదీ సోమవారం ముక్కంటి ఆలయం తరపున పట్టు వస్త్రాలు సమర్పించనున్నట్లు కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వరసిద్ధుని వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రతియేటా ముక్కంటి ఆలయం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని... ఇందులో భాగంగా ఈ యేడాది కూడా పట్టు వస్త్రాలు సమర్పిస్తామని ఈవో బాపిరెడ్డి తెలిపారు.

కొత్తమారికుప్పంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం కొత్తమారికుప్పం గిరిజన కాలనీలో పలువురు లబ్ధిదారులకు స్థానిక జడ్పీటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.మంగళవారం గిరిజన కాలనీ జరిగిన ఒక కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కార్యక్రమాల సమన్వయకర్త శంకర్ రెడ్డి ఆదేశాల మేరకు జడ్పీటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి 80 గిరిజన కుటుంబాలకు క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జడ్పీటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చౌక దుకాణాల ద్వారా పంపిణీ అవుతున్న రేషన్ దారి మల్లకుండా ఉండేందుకే ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకురావడం జరిగింది అన్నారు.ఈ కార్డుల వల్ల లబ్ధిదారులు రేషన్ దుకాణాల్లో నిత్యవసర వస్తువులను తీసుకున్న వెంటనే వివరాలు రాష్ట్ర పౌర సరఫరా శాఖకు తెలుస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో విక్రాంత్,వీఆర్‌ఏ అలిగేష్,స్మార్ట్ కార్డ్ ఇన్చార్జ్, సచివాలయ మహిళా పోలీస్ ప్రత్యూష,ఇంజనీరింగ్అసిస్టెంట్‌బాలశంకర్‌స్థానికటిడిపినాయకులుప్రతాపరెడ్డి,రాజశేఖర్, కాలమనాయుడుపేట మాజీ సర్పంచ్ గోవిందస్వామి,పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన అవసరం

– జిల్లా సీనియర్ సివిల్ జడ్జి భారతి

విశాలాంధ్ర - కార్వేటినగరం : బాల్యం వివాహాలపై ప్రతి విద్యార్థులకు అవగాహన అవసరమని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి చిత్తూరు ఎం.ఎస్. భారతి అన్నారు. మంగళ వారం కార్వేటినగరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి హెచ్ఎం మర్రి శేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి 18 సంవత్సరాలు లోపు వివాహాలు చేసుకోకూడదని పేర్కొ న్నారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. మీ ఇంట్లో తల్లిదండ్రులు 18 సంవత్స రాలు లోపు పెండ్లి చేసుకోవాలని చెప్పిన వెంటనే మిరు రెవిన్యూ అధికారులు, పోలీసులు, ఐసిడిఎస్ శాఖ అధికారులు,లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1098 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. చిన్న వయసులో లవ్ అంటే అది ఒక అట్రాక్షన్ తప్ప జీవితం కాదన్నారు. చిన్న వయసులో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత తల్లిదండ్రులు చెప్పిన తర్వాత పెళ్లి చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కార్వేటినగరంలోని చాకలవాని గుంట ఎస్టి కాలనీలో ప్రజలకు బాల్యవివాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు మంచి ఉద్యోగాలు చేసిన తర్వాత పెళ్లి చేసుకుంటే భవిష్యత్ బాగుంటుందని వైసిడియస్ అధికారిని మండల వైద్యాధికారిని, ఎంపీడీవో, ఎంఈఓ పేర్కొన్నారు. అనంతరం జడ్జి ముందు విద్యార్థులు కోలాటాలు వేసి బెష్మని జడ్జి అభినందించారు. న్యాయమూర్తి గురించి అధ్యాపకులు రవి చక్కగా కవిత రూపంలో వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎస్ మూర్తి, సిడిపిఓ శోభారాణి ఎంపీడీవో చంద్రమౌళి మండల వైద్యాధికారి డాక్టర్ భువనేశ్వరి హెచ్ ఎం శేఖర్, ఎంఈఓ లు విజయ్ కుమార్, మనోజ్ కుమార్, తహసీల్దార్ నాగరాజు పాఠశాల ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - రేణిగుంట: భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా వినాయక చవితి పండుగను జరుపుకుంటున్న ప్రజలకు వినాయక నిమజ్జనంకు సంబంధించి రేణిగుంట అర్బన్ సిఐ జయచంద్ర ఎంపీడీవో ప్రభురావుతో కలిసి కరకంబాడి, వెంకటాపురం చెరువులను మంగళవారం పరిశీలించారు. చెరువుల వద్ద పోలీసు భద్రతను ఏర్పాటు చేశామని ప్రజలు ప్రశాంతంగా వినాయక నిమజ్జనం చేసుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామనితెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీసులు పాల్గొన్నారు.

ఏపిఆర్ సెట్ కన్వీనర్‌గా ఆచార్య సురేంద్రబాబు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం గ్రంథాలయ అధికారి ఆచార్య కె. సురేంద్రబా బును ఏపిఆర్ సెట్-2024 కన్వీనర్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య మధుమూర్తి నియమించారు . 2024-25 విద్యాసంవత్సరానికి గాను వీరు రాష్ట్రంలో ని వివిధ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు పిహెచ్.డి లో చేరడానికి ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తారు. గత సంవత్సరం కూడా ఏపిఆర్ సెట్ ను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహించి, అడ్మిషన్లు చేపట్టి ంది. కాగా ఆచార్య సురేంద్రబాబుకు నియామక పత్రాన్ని ఈ రోజు యస్వీ యూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయు డు అందజేశారు. వీరుప్రస్తుతంపరీక్షలవిభాగానికిడీన్‌గా వ్యవహరిస్తున్నారు.

మట్టి వినాయకులను పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం...

- జె.వి.వి.అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్...

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వినాయక చవితి పండగ నాడు ప్రజలందరూ మట్టి వినాయక ప్రతిమలనే వాడండి అని గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా .. జే.వి.వి.అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కెమికల్స్ కలిపిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసినందువలన నీరు కలుషితం అవటమే కాకుండా నీటిలోని జీవరాశులు కూడా చనిపోయే ప్రమాదం ఉంది, అంతేకాకుండా మనం భక్తిశ్రద్ధలతో పూజించిన వినాయక ప్రతిమలు కాలుష్యానికి కారణం కాకూడదు కాబట్టి మట్టి వినాయక విగ్రహాలను వాడాలని కోరారు. మన ఇళ్లలో వినాయక చవితి జరుపుకున్న తర్వాత ఆ మట్టి వినాయక విగ్రహాన్ని మన ఇంట్లో ఉన్నటువంటి పూల కుండీలోనే నిమజ్జనం చేసుకోవచ్చు ఆ విధంగా ఆలోచించమని ప్రజలను కోరుతున్నాము. మనము నీటిని గాని జీవరాశులను కానీ పాడు చేసే అర్హత మనకి లేదు ఆ కలుషితమైన నీటిని తాగినందువలన ప్రజలు కూడా అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజలందరూ కూడా మట్టి వినాయక విగ్రహాలనే వాడమని జన విజ్ఞాన వేదిక ద్వారా మిమ్మల్ని కోరు చున్నామని తెలిపారు... ఈ కార్యక్రమములో వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, సుబ్బారావు, అరుణ్ కుమార్, మస్తాన్, సుమన్ రెడ్డి, ఇబ్రహీం, రజినీకాంత్, శ్రీనివాసచారి, పసల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

వినాయక విగ్రహాలకు.. చందాలు పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు నియోజకవర్గం లోని అనేక గ్రామాలలో, మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో , నియోజకవర్గ జనసేన నేత ఎన్.వి.ఆర్ ట్రస్ట్ అధినేత వేణుగోపాల్ రెడ్డి వినాయక చవితి సందర్భంగా తన వంతు సాయంగా . పుంగనూరు రూరల్ లోని అనేక పంచాయితీ లు పుంగనూరు మున్సిపల్ పరిధిలోని పలు వార్డు లు, చౌడేపల్లి మండలం, పులిచర్ల మండలంలోని కొన్ని పంచాయితీ లలో జనసేన నాయకులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 5లక్షల రూపాయలు పై చిలుకూ వినాయక చందా పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మారుమూల గ్రామంలోనూ యువత వినాయక చవితిని పురస్కరిం చుకొని అత్యంత వైభవంగా పండుగ నిర్వహించుకోవాలని, ఆ దేవ దేవుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నా అన్నారు. అదే విధంగా మా అది నాయకులు శ్రీ పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తోఈ పుంగ నూరు నియోజక వర్గంలో ఇంకా మరెన్నో హైందవ కార్య క్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేనా నా యకులు శివ కుమార్ రెడ్డి, విరూపాక్షి , నరేంద్ర రెడ్డి, నారయణ రెడ్డి, పాముల హరి, తోపుమ ఠంచిన్నా, హరినా యక్,బాలాజీనాయక్, మనోహర్ రెడ్డి,శ్రీరాములు, శ్రీన , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

వైకాపాది దగా డిఎస్సీ, కూటమి ప్రభుత్వానిది మెగా డీఎస్సీ

- చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర-చిత్తూరు: రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం మెగా డిఎస్సీని విజయవంతంగా నిర్వహించినట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఎమ్మెల్యే మంగళవారం చిత్తూరులో విలేకరులతో మాట్లాడుతూ నాడు ఐదేళ్ల వైకాపా పాలనలో నిరుద్యోగులు పూర్తిగా దగాపడ్డారని, దగా డిఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహణను విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 14ఏళ్ల ముఖ్యమంత్రి హోదాలో 13 డీఎస్సీలు నిర్వహించి 1.80 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి చరిత్ర సృష్టించారని చెప్పారు. రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల్లో మేజారిటీ ఉపాధ్యాయులు తెదేపా ప్రభుత్వ హయాంలోనే ఉద్యోగాలు పొందారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే నిర్మాణాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు.

ముక్కంటి సేవలో మంత్రి నారా లోకేష్ వ్యక్తిగత సహాయకులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం ఏపీ మంత్రి నారా లోకేష్ వ్యక్తిగత సహాయకులు నరేష్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్, బాలాజీ రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, శివారెడ్డి ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినాయక పత్రి పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-పాకాల: వినాయక చవితి పూజలలో ఉపయోగించే పత్రి పై స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో 21 రకాల పత్రి గురించి వివరించారు. వెలగ, మారేడు, తులసి, రేగు, ఉమ్మెత్త, నేరేడు, రావి, ఉత్తరేణి వంటి పత్రి కి సంబంధించిన ఆయుర్వేద ఔషధ గుణాలు గురించి వృక్ష శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ మోహన్ బెహరా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ అధ్యాపకులు మాసలా మణి, ఆదిశేఖర్ రెడ్డి, ఈశ్వర్ బాబు, మహబూబ్ బాషా, ఢిల్లీ ప్రసాద్, చిట్టి కళావతి రమణమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సృజనాత్మక భాషా పోటీలు



విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: తెలుగు భాషా దినోత్సవానికి సన్నద్ధం ఈ నెల 29వ తేదీన వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పద్యపఠన, వ్యాస రచన, చిత్రలేఖన పోటీలను తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ విద్యార్థులలో మాతృభాష తెలుగు ఆవశ్యకత, ఔన్నత్యం, భాషాభిరుచిని కలిగించాలనే సంకల్పంతో ఒక్కో అంశంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి తెలుగు భాషా దినోత్సవం రోజున బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.

కుమారస్వామికి విశేష పూజలు



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై వెలసిన శ్రీవల్లీ, దేవసేన సమేత కుమారస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కరుణాకర్ గురుకుల్ ఆధ్వర్యంలో స్వామి వారికి పలు రకాల సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. స్వామివారిని చందనాలంకారంలో అలంకరిం చారు. విశేష పూజల అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వారిని తీర్థప్రసాదాలు అందజేశారు.

ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు ఆకస్మిక తనిఖీలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో ఎరువులు పక్క దారి పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు ఎరువులు అధిక ధరలకు విక్రయించ రాదన్నారు. అనంతరం దుకాణాల్లో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డివిజన్ ఏడిఏ (పిపి), డిఏఓ ఆఫీస్ తిరుపతి ధనంజయ రెడ్డి, ఏడిఏ రమేష్ రెడ్డి, రెండో పట్టణ సీఐ నాగార్జున రెడ్డి, ఏవో మమతారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి: హెచ్.ఎం నాధముని రెడ్డి

విశాలాంధ్ర-కార్వేటినగరం: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని డీ.ఎం.పురం ఉన్నతపాఠశాల హెచ్.ఎం నాధముని రెడ్డి పేర్కొన్నారు.గ్రామీణ విద్యార్థి బాల్య దశ నుండే క్రీడలలో రాణించి జాతీయస్థాయికి ఎదగాలని వ్యాయామ సంచాలకులు కిషోర్ కుమార్ ఆకాంక్షించారు.జాతీయ క్రిడ్రదినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు.29వ తేదీ జాతీయ క్రీడా దినోత్సవం మరియు మాతృ భాష దినోత్సవం ప్రత్యేక కార్యక్రమాలుంటాయని తల్లిదండ్రులకు ఆహ్వానమని హెచ్.ఎం నాదముని రెడ్డి పిలుపునిచ్చారు.కార్యక్రమం లో ఉపాధ్యాయులు సరస్వతి, మాలతి, కలై వాణి, వ్యాయామ సంచాలకులు కిషోర్ కుమార్, ఢిల్లి బాబు,రంజిత్ కుమార్, రాములు, హరి ప్రకాష్ పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: సాయి బాలాజీ నగర్ లో వెలసి ఉన్న శ్రీషిరిడీ సాయినాధుని ఆలయంలో 18వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువ జామున స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి భూపాలి, కాకడ హారతి, అభిషేక కార్యక్రమాలు చేపట్టారు. 8గంటలకు ఓం సాయి, శ్రీసాయి జయజయ సాయి షిరిడి సాయినామ సంకీర్తనలు చేపట్టారు. అనంతరం స్వామివారిని పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పుష్పాలంకరణకు ఉభయదారులుకుగా ఆర్.బాలాజీ. దిలీప్ రాజు. కె.నారాయణ రాజు వ్యవహరించారు. అలాగే ఆలయంలో వేద పండితులు వేద మంత్రాలతో వార్షికోత్సం వేడుకల పురస్కరించుకుని ఆలయ కమిటీ అధ్యక్షుడు బాలాజీ, ఎంపీపీ లత దంపతులు ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అదే విధంగా మధ్యాహ్నం బెంగళూరుకు చెందిన వై ఎస్.మాధవరాజు సుమారు వెయ్యిమందికి అన్నదానం నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు స్వామివారికి ధూప హారతి, రాత్రి 8 గంటలకు శేజ్ హారతి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యాక్షుడు రాజశేఖర్, కమిటీ సభ్యులు చంద్రారెడ్డి. గౌతంరాజు, చిరంజీవిరెడ్డి, అర్చకులు, భక్తులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

రేషన్ దోపిడీని అరికట్టడం కోసమే స్మార్ట్ కార్డులు



విశాలాంధ్ర-గూడూరు: రేషన్ దోపిడీని అరికట్టడం కోసమే కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశ పెట్టిందని తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలోని చౌక దుకాణాల వద్ద స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రేషన్ కార్డుల పై ముఖ్య మంత్రి ఫోటోలు వేసుకున్నారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా క్యూఆర్ కోడ్‌తో కార్డులను ముద్రించి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈనెల 30 వరకు స్మార్ట్ కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఒక్కొకటి నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. ప్రజల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 24 సొసైటీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులుయారమావు హేమకుమార్ రెడ్డి, అల్లం కృష్ణయ్య, కటికాల శ్రీనివాసులు, అంకమ్మ, భాస్కర్, శ్రీనివాసులు, శైలజ, వెంకటేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

అగరాలలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి శాసనసభ్యులు పులి వర్తి నాని ఆదేశాలు, అగరాల గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు తూకాకుల జయచంద్రా రెడ్డి సూచనలు తో మంగళవారం అగరాల పంచాయతీలో కార్యాలయం నందు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అగరాల గ్రామ కమిటీ అధ్యక్షుడు తోట చంద్రబాబు, సచివాలయ సిబ్బందితో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. రేషన్ దోపిడీ అరికట్టడం కోసమే స్మార్ట్ కార్డుల పంపిణీ అని తోట చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డుల పై ముఖ్య మంత్రి ఫోటో లు వేసుకున్నారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా క్యూఆర్ కోడ్ తో కార్డులను ముద్రించి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈనెల 30 వరకు స్మార్ట్ కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఒక్కొకటి నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. ప్రజల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కమిషనరుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పురపాలకసంఘ కమిషనర్‌గా ఇటీవల భవాని ప్రసాద్ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరరెడ్డి అధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేంద్రరెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా సివిల్ సప్లై మేనేజర్ లక్ష్మీ తనిఖీ చేయ డం జరిగినది. ఈ సంద ర్భంగా సిబ్బంది యొక్క అటెండెన్స్, ఓపి, ఫార్మసీ, ల్యాబ్, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ రికార్డులు, ఐసి రిజిస్టర్లు తనిఖీ చేసి అనంతరం ఆరోగ్య సిబ్బంది సి హెచ్ ఓ జయంతి, సూపర్వైజర్ రెడ్డమ్మ, ఫార్మాసిస్ట్ సారామతి, ల్యాబ్ టెక్నీషియన్ జిల్లానిభాష, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి లకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-గూడూరు: అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని శ్రీ కృష్ణా సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు .మంగళవారం గుడూరు పట్టణం లోని గమళ్ళపాలెం ప్రాంతంలో ఉన్న ఓం సాయి రాం వృద్ధాశ్రమం నందు బండి కృష్ణయ్య వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో అన్న దానాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిమయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి ఉమామహేశ్వరి హోమ్ టేకర్ కల్యాణి పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరంలో ప్రసిద్ధి చెందిన బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహిం చారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ భక్తులు పాల్గొన్నారు.

తిరుపతిలో భారీ మోటార్ డ్రైవింగ్ శిక్షణ

అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో, ఏపీఎస్ ఆర్టీసీ సహకారంతో షెడ్యూల్డు కులముల అభ్యర్థుల కొరకు భారీ మోటార్ డ్రైవింగ్ శిక్షణ (హెచ్ఎంవి) నిర్వహించబ డనుంది. ఈ కార్యక్రమంలో ఐదుగురు పురుషులు, ఐదుగురు మహిళలకు శిక్షణ కల్పించనున్నారు. అభ్యర్థులు షెడ్యూల్డు కులానికి చెందినవారై ఉండాలని, కనీస వయస్సు 20 సంవత్సరాలు ఉండాలని, ఎల్ఎంవి లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని అధికారులు తెలిపారు. 40 ఏళ్లకు పైబడిన వారు మెడికల్ ఫిట్నెస్ సర్టిఫికేట్ సమర్పించవలసి ఉంటుందని స్పష్టం చేశారు. హెవీ మోటార్ వెహికిల్ ఎల్ఎల్ఆర్ కొరకు రూ.210, లైసెన్స్ కొరకు రూ.1060 చెల్లించవలసి ఉంటుంది. ఎంపికైన వారికి ఏపీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి, సర్టిఫికేట్ జారీ చేయనున్నారు. ఆసక్తిగల వారు ఆదార్, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రము, ఎల్ఎంవి లైసెన్స్ జిరాక్స్ కాపీలతో జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార సంఘం కార్యాలయం, బి బ్లాక్, 307, న్యూ కలెక్టరేట్, పద్మావతి నిలయం, తిరుచానూరు, తిరుపతిలో దరఖాస్తులు సమర్పించవలసి ఉంటుంది. దరఖాస్తుల చివరి తేదీ: ఆగస్టు 29, 2025. మరింత సమాచారం కొరకు: కె. చిన్నిబాబు 9959015657, బి.నాగరాజ 7013008498 నంబర్లుకు సంప్రదించవచ్చని జిల్లా సంఘం కార్యనిర్వాహక సంచాలకులు జె. విక్రంకుమార్ రెడ్డి ఈ విషయాన్ని ప్రకటించారు.

సీసీ రోడ్డును ప్రారంభించిన నెమ్మెల్యే మురళీమోహన్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గ ఐరాల మండలం పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, నాంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును పూతలపట్టు శాసనసభ్యులు మురళీ మోహన్ ప్రారంభించారు. మంగళవారం సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో భాగంగా నాంపల్లె గ్రామానికి చేరుకున్న "పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్‌కు స్థానిక నాయకులు పూలమాలు, దుశ్శాలువతో సత్కరించగా, మహిళలు మంగళ హారతులు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఐరాల పాటూరు రోడ్డు నుండి నాంపల్లి గ్రామం వరకు రూ.15 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం నాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే మురళీమోహన్ సందర్శించారు. విద్యా బోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ఆరా తీశారు. విద్యార్థులతో ముచ్చటించిన ఆయన ప్రతి ఇంటిలో గ్రామాల్లో మట్టి వినాయకుడిని పూజించాలని విద్యార్థులే గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ... ప్రతి గ్రామం అభివృద్ధి చెందడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రతి పల్లె బలపడితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే విశ్వాసంతో ప్రతి గ్రామంలో మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం చేస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గిరిధర్ బాబు, బంగారుపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ భాస్కర్ నాయుడు, ఐరాల జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు, ఎంపీపీ మోహన్, కానిపాకం దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, యాదమరి సింగిల్ విండో చైర్మన్ చిత్రానాయుడు, ఐరాల సింగల్ విండో చైర్మన్ శేషాద్రి నాయుడు, నాంపల్లి సర్పంచ్ స్వర్ణ, ఎంపీటీసీ మమత, మాజీ జెడ్పిటిసి లతా బాబు నాయుడు, నాయకులు దేవాజీ, మధుసూదన్ రావు మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణేష్ ఉత్సవాలు

విశాలాంధ్ర-పుత్తూరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు నందు వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గణేష్ చతుర్థి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గో గ్రాంట్ నినాదాన్ని ప్రధానంగా ఎత్తిచూపుతూ, మట్టి విగ్రహంతో గణేష్ పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ పద్ధతిలో ఏక వింశతి పత్రుల తో గణనాథునికి పూజలు చేశారు. ప్రత్యేకంగా వివిధ పత్రులను సేకరించి వాటి వైద్య విలువలు, ఔషధ గుణాల వివరణతో ప్రదర్శనలి ఏర్పాటు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. సంప్రదాయం ప్రకారం నిర్వహించిన లడ్డు వేలంలో గణేష్ లడ్డు రూ.1500కు వేలం వెళ్ళింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ పత్రులను సేకరించి, కళాశాల సిబ్బంది మరియు సహ విద్యార్థులకు విక్రయించారు. ఈ ఉత్సవాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి బాలరాజు, వైస్ ప్రిన్సిపాల్ కొటేశ్వరయ్య, వృక్షశాస్త్ర విభాగపు అధ్యాపకులు డాక్టర్ కోటేశ్వర రావు, డాక్టర్ పద్మావతి మరియు డాక్టర్ సుజనా ఇతర అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు ఉత్సాహంగా తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు రూరల్ మండలం నేసనూరు మరియు తిరుమలకుప్పం గ్రామపంచాయ తీల నందు రేషన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య పంపిణీ చేసారు. గతంలో వైకాపా ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోతో లబ్దిదారుల ఫోటోలు లేకుండా ఇవ్వడం జరిగిందని.. ఇప్పుడు ఇస్తున్న స్మార్ట్ కార్డులు పాకెట్ ఫ్రెండ్లీ గా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో పుత్తూరు మండల టీడీపీ అధ్యక్షుడు అరవ బాలాజీ, ప్రధాన కార్యదర్శి హేమంత్, పి.ఆర్.మంగళం సింగిల్ విండో ప్రెసిడెంట్ మోహన్ రాజు, డైరెక్టర్ భాస్కర్, టీడీపీ నాయకులు మోహన్, జేసీబీ చిన్నా, హరి, శరవణ, మనోహర్, రమేష్, సురేష్, భాస్కర్, సుబ్బు, ఈశ్వర్ ప్రసాద్, గిరి, సుధాకర్, హరి తదితరులు పాల్గొన్నారు.

పలు పంచాయతీలలో స్వామిత్వ సర్వేను పరిశీలించిన డిఎల్‌డిఓ

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలంలోని పలు పంచాయతీలో కొనసాగుతున్న స్వామిత్వ సర్వేను సులూరుపేట డిఎల్‌డిఓ జాలిరెడ్డి పరిశీలిం చారు. మంగళవారం ఆయన స్థానిక ఎంపీడీవో త్రివిక్రమరావు, సత్యవేడు పంచాయతీ సెక్రెటరీ ముని రవికుమార్ తదితరులతో కలిసి పెద్దఈటి పాకం గ్రామంలో జరుగుతున్న స్వామిత్వ సర్వేను పరిశీలించడం జరిగింది. ఈ నేపథ్యంలో గ్రామానికి సంబంధించి ఇంటి స్థలాలు,గృహాలు కొలతలు తీయడం, వాటిని ఆన్లైన్లో నమోదు చేయడం వంటి వివరాలను సర్వే బృందం ద్వారా అడిగి తెలుసుకు న్నారు. ఈ గ్రామంలో పంచాయతీ సెక్రటరీ పద్మనాభ రాజు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరీష్, డిజిటల్ అసిస్టెంట్ యామిని, సర్వేయర్ మురళి బృందం స్వామిత్వ సర్వే చేస్తున్నారు. ఈ క్రమంలో డిఎల్ డిఓ జాలిరెడ్డి సర్వే విధానాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. తదనంతరం సత్యవేడు పట్టణంలోని దలవాయి అగ్రహారంలో, నాలుగవ సచివాలయం, సత్యవేడు పంచాయతీ కార్యాలయాన్ని డిఎల్ డిఓ సందర్శించి పలు రికార్డులను పరిశీలించడంతోపాటు ప్రజలకు అందుతున్న సేవలను ఆరా తీశారు.ఈ సందర్భంగా డిఎల్ డిఓ జాలిరెడ్డి మాట్లాడుతూ స్వామిత్వ సర్వే ద్వారా ప్రజలకు ఆస్తికి సంబంధించిన హక్కు పత్రాలు అందిస్తామన్నారు. అయితే ఈ సర్వే ప్రక్రియ పూర్తయిన తర్వాత వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తారన్నారు. అనంతరం ఆస్తి ఉన్న ప్రతి ఒక్కరికి 13 నోటీసులు జారీ చేసి అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందన్నారు. అభ్యంతరాలు సంబంధించి గ్రామ సభ కూడా నిర్వహించి ఎటువంటి వివాదం తలెత్తకుండా ప్రజలకు ఆస్తి హక్కు పత్రాలు అందిస్తామన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన సామిత్వ సర్వే విప్లవమాత్మక మార్పు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రదీప్, అశోక్ చక్రవర్తి, అఖిల్, శిరీష, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్, సర్వేయర్ ఆమలు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇరుగుళం హైస్కూలును సందర్శించిన 'డానియేలి' చైర్మన్

విశాలాంధ్ర-సత్యవేడు: శ్రీసిటీలోని స్టీల్ ఉపకరణాల తయారీ పరిశ్రమ డానియేలి చైర్మన్ మారేస్చి డానియేలి అన్నా మంగళవారం ఇరుగుళం జెడ్పి హైస్కూల్‌ను సందర్శించారు.తన శ్రీసిటీ పర్యటనలో భాగంగా ఆమె ఇక్కడకు విచ్చేశారు. శ్రీసిటీ ఫౌండేషన్ సహకారంతో స్కూల్లో తమ కంపెనీ చేపట్టిన కార్పొరేట్ సామాజిక భాధ్యత (సిఎస్ఆర్) పనులను పరిశీలించారు. తాము కల్పించిన వివిధ సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. 2015, 2020 మధ్య డానియేలి కంపెనీ సిఎస్ఆర్ కార్యక్రమాలలో ఇరుగుళం జెడ్పి హైస్కూల్ కు సుమారు 60 లక్షలు వెచ్చించింది. ఇందులో తరగతి గదుల నిర్మాణం, పాఠశాల భవనాల మరమత్తులు,ఫర్నిచర్ ఏర్పాటు, సబ్‌మెర్సిబుల్ మోటారుతో సహా బోర్‌వెల్ ఏర్పాటు, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు మరియు ఇరుగులం ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల మరమ్మత్తులు ఉన్నాయి.పర్యటనకు విచ్చేసిన మారేస్చి డానియేలి అన్నాకు శ్రీసిటీ డైరెక్టర్ నిరీషా సన్నారెడ్డి, ఇరుగుళం జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చినబాబు సాదర స్వాగతం పలికారు. ఆమెతో పాటు డానియేలి ఇండియా ఉన్నతాధికారులు సిఈఓ (హెచ్ క్యూ) అంబ్రోసినో డొమెనికో, సీఓఓ శ్రీనివాస్ రావు, సీఎఫ్ఓ రాజేష్ హిసారియాకుమార్, హెచ్ఆర్ సైమన్ సైజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

గిరి బలిజ కుల ప్రకటన చేసిన జీవోను రద్దు చేయాలి

విశాలాంధ్ర-కార్వేటినగరం: ప్రభుత్వం గిరి బలిజ జీవో ఎం ఎస్ నెంబర్ 1793 ని తక్షణమే రద్దు చేయాలని కార్వేటినగరం మండల తహసిల్దార్ నాగరాజుకు మంగళవారం జాతీయ కాపు సంఘం సభ్యులు పి గోపి రాయల్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం అధ్యక్షులు కే ప్రసాద్ గాజుల నరసింహులు, ఆర్ రాజశేఖర్ శ్రీరామ్, గోపి రాయల్ పాల్గొన్నారు.

జాతీయ రహదారి పనుల్లో
నాసిరకం మెటీరియల్ వినియోగంపై ఎంపీపీ ఆందోళన

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: జాతీయ రహదారి విస్తరణ పనుల్లో నాసిరకం మెటీరియల్ వాడకంపై తిరుపతి రూరల్ మండల ఎంపీపీ ఎం.చంద్రమోహన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పేరూరు గ్రామ పరిధిలో 4లేన్ రహదారిని 6లేన్‌గా విస్తరించే పనులు హెచ్‌జీఐ ఈఎల్ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. అయితే, పనుల నాణ్యతపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నా యని ఎంపీపీ వెల్లడించారు. ముఖ్యంగా రహదారి బేస్ లేయర్‌లో అనర్హమైన డెబ్రిస్‌ను వాడుతున్నారని తెలిపారు. వకులమాత దేవి ఆలయ జంక్షన్ నుండి హరివిల్లు రెస్టారెంట్ వరకు ఇరువైపులా 500 నుంచి 600 మిల్లీమీటర్ల మందంలో డెబ్రిస్ వేసి రోడ్డు బలపరిచే ప్రయత్నం జరుగుతోందని ఆయన వివరించారు. ఈ డెబ్రిస్ బాలాజీ డెయిరీ పరిసరాల నుంచి తీసుకొచ్చినదని తెలిపారు. అంతేకాకుండా డెబ్రిస్ వేసిన తరువాత రహదారిపై మట్టిని పైకి వేసి రోల్ చేయడం ద్వారా లోపాన్ని దాచిపెడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రజల డబ్బుతో జరుగుతున్న జాతీయ రహదారి పనుల్లో నాసిరకం పద్ధతులు వాడటం అసహ్యం. భవిష్యత్తులో రహదారి మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని, దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని,సంబంధిత అధికారులు సైట్‌ను పరిశీలించి పనుల నాణ్యతను నిర్ధారించాలని ఎంపీపీ చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి

నిర్మాణంలో నాసిరకం పనులు జరగకుండా ఎన్ హెచ్ఏఐ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయొద్దు
సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య

విశాలాంధ్ర-రేణిగుంట: జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయొద్దని రక్తపరీక్ష చేసుకోవాలని విద్యార్థులకు సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య మంగళవారం తెలియజేశారు. రేణిగుంట మండలం పరిధిలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల సంక్షేమ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు. వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, చికెన్ గున్య, మెదడువాపు వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చు న్నారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత స్థాయికి ఎదుగువచ్చున్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించడంతోపాటు దోమల కుట్టకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా పాత టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, సీసాల్లో నీళ్లు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఐదు రోజుల మించి నీళ్లు నిల్వ ఉంటే దోమలు ఉత్పత్తి అవుతాయన్నారు. ఆరోగ్య సూత్రాలను పాటించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గణనాథుని కృప ప్రజలందరిపై ఉండాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గణనాధుని కృప ప్రజలందరిపై ఉండాలని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు అన్నారు. మంగళశారం ఆయన మాట్లాడుతూ తిరుపతి పార్లమెంటు పరిధిలోని శ్రీకాళహస్తి, తిరుపతి, సత్యవేడు, సూళ్ళూరు పేట, వెంకటగిరి ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. హిందువుల తొలి పండుగ అయిన పిళ్లారి చవితిగాపిలిచే వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించి ఆయన కృపకు పాత్రులు కావాలన్నారు.

బార్ లైసెన్స్ దరఖాస్తుల గడువు పెంపు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: 2025 - 28 సంవత్సరాల కొత్త బార్ పాలసీ అమలులో భాగంగా తిరుపతి జిల్లాలో బార్ లైసెన్సుల కేటాయింపుకు సంబంధించిన గడువులు సవరించబడ్డాయని జిల్లా మద్యం నిషేధం, అబ్కారీ అధికారి కె. నాగమల్లేశ్వర రెడ్డి ఒక ప్రకటనలోతెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన బార్ పాలసీ ప్రకారం తిరుపతి జిల్లాలో 29 బార్లు (ఓపెన్ కేటగిరీ), 03 బార్లు (గీతకులాల కేటగిరీ) లాటరీ విధానం ద్వారా కేటాయించ బడనున్నాయి. దరఖాస్తుదారుల సౌలభ్యం దృష్ట్యా, అలాగే వినాయక చవితి పండుగ కారణంగా, దరఖాస్తుల సమర్పణ గడువు, లాటరీ తేదీలు సవరించినట్లు తెలిపారు. దరఖాస్తుల చివరి తేదీ, ఓపెన్ కేటగిరీ బార్లు, ఆగస్టు 29 సాయంత్రం 6 గంటల వరకు. గీతకులాల బార్లు, ఆగస్టు 29 సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని, లాటరీ తేదీలు. ఓపెన్ కేటగిరీ బార్లు, ఆగస్టు 30 ఉదయం 8 గంటలకు, గీతకులాల బార్లు ఆగస్టు 30 ఉదయం 10 గంటలకు ఉంటుందని తెలిపారు. బార్ లైసెన్స్‌కు ఆసక్తి గల అభ్యర్థులు ఈ సవరించిన గడువులను గమనించి, సమయానికి తమ దరఖాస్తులు సమర్పించి, లాటరీలో తప్పనిసరిగా పాల్గొనాలని ఆ ప్రకటనలో తెలియజేశారు.

సీఎంని కలిసిన మత్స్యకార నాయకులు



విశాలాంధ్ర-తడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెస్త కార్పొరేషన్ సంక్షేమ చైర్మన్గా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తడ మండల మత్స్యకార నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మత్స్యకారుల అభివృద్ధి గురించి చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి శాలువాకప్పి మత్స్యకార చైర్మన్గా ఎన్నుకున్నందుకు బొమ్మన శ్రీధర్ ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి మత్స్యకార మెమెంటోను అందజేశారు. బొమ్మన శ్రీధర్ తో పాటు బొమ్మనపలనీ బొమ్మన ఏకాంబరం పాల్గొన్నారు.

విజేత పాఠశాలలో వినాయక చవితి ముందస్తు వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని విజేత పాఠశాలలో మంగళవారం ముందస్తు వినాయక చవితివేడుకలను నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామ్ ఉమాసింగ్ మాట్లాడుతూ మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో మట్టితో పలు రకాల వినాయక ప్రతిమలనువిద్యార్థుల చేత తయారు చేయించి వారితోనే పూజలు చేయించామన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలని దేవుని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పిఏసి డిసిసిబి బ్యాంక్ ఖాతాదారుల సమావేశం

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం డిసిసిబి బ్యాంక్ ఖాతాదారుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి బోర్డు చైర్మన్ ప్రతాప్ నాయుడు అధ్యక్షత వహించారు. డిసిసిబి బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ చలపతి, గిరింపేట బ్రాంచ్ మేనేజర్ రఘుబాబు బ్యాంక్ కార్యకలాపాలను వివరించారు. రైతులకు రూరల్ హౌస్ మార్టేజీ లోన్లు రూ.3 లక్షల నుండి రూ.5 లక్షల వరకు, ట్రేడర్స్ లోన్లు రూ.50 వేల నుండి రూ.3 లక్షల వరకు 12% వడ్డీతో మంజూరు చేస్తామన్నారు. అలాగే ప్రతిరోజూ బంగారు ఆభరణాలపై అప్పులు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులకు పంట రుణాలు లక్ష రూపాయల నుండి ఐదు లక్షల వరకు సహకార సంఘాల ద్వారా అందిస్తామని వెల్లడించారు. పీఎం సూర్యఘర్ పథకం కింద కనీసం రూ.2 లక్షల నుండి గరిష్టం రూ.15 లక్షల వరకు 12% వడ్డీతో లోన్లు ఇస్తామని చెప్పారు. అలాగే పీఎం ఇన్సూరెన్స్ పాలసీ కింద సంవత్సరానికి కేవలం రూ.436 చెల్లిస్తే సరిపోతుందని, ఇది 18 నుంచి 50 ఏళ్ల లోపు వారికి వర్తిస్తుందని వివరించారు. అటల్ పెన్షన్ యోజనలో 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు గల వారు కనీసం 20 సంవత్సరాలు చందా చెల్లిస్తే రూ.1000 నుంచి రూ.5000 వరకు పెన్షన్ పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ సూపర్వైజర్ ధనంజయ రెడ్డి, సంఘ సీఈఓ పట్టాభి, సిబ్బంది సెల్వం, జయరాజ్, జితేంద్రతో పాటు రైతులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై సమీక్ష

విశాలాంధ్ర-నాయుడు పేట: విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ సురేంద్ర నాయుడు నాయుడుపేట విద్యుత్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్ సమస్యల కోసం 1912, 1800 425 155333 నంబర్లకు 24/7 కాల్ చేయవచ్చని తెలిపారు. సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు విద్యుత్శాఖ అధికారులు, సిబ్బంది కృషి చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో విద్యుత్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర – గూడూరు : ప్రతి ఒక్కరు చట్టాల పై అవగాహన కల్గి ఉండాలని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సులోచన రాణి పేర్కొన్నారు. గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామ పరిధిలోని మొదటి హరిజన వాడ లో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులతో కలిసి చట్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ చట్టాల పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల పై అవగాహన కల్పించారు. అనంతరం చట్టపరమైన హక్కులు, సామాజిక సమస్యలు నివారణ చర్యల పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో బి.రాజేష్ సీనియర్ సివిల్ జడ్జి, కోటేశ్వర రావు, రూరల్ ఎస్.ఐ మనోజ్ కుమార్, అట్రాసిటీ మెంబర్స్ అరవ పార్వతయ్య, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు: సీఐ

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేటలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాలలో మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నాయుడుపేట టౌన్ సీఐ బాబి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కళాశాల పరిసర ప్రాంతాలలో మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు మత్తుకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ఆదేశాలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వృద్ధ రైతును ఢీకొన్న ద్విచక్ర వాహనం

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదం జరిగింది. 190 రామాపురం గ్రామానికి చెందిన 80 ఏళ్ల వృద్ధ రైతు మునస్వామి, అన్నదాత సుఖీభవ నిధులు తనకు అందలేదని మండల వ్యవసాయ కార్యాలయానికి వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సు దిగి కార్యాలయ దిశగా నడుస్తున్న సమయంలో, కిల్లారిపల్లి గ్రామానికి చెందిన శివకుమార్ నడిపిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి మునస్వామిని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వృద్ధ రైతును స్థానికులు తొలుత చిత్తూరు జీహెచ్‌కి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం తిరుపతి సిమ్స్ ఆస్పత్రికి తరలించారని సమాచారం.

జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: వినాయక చవితి పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆది దేవుడైన విఘ్నేశ్వరుడు సర్వ విఘ్నాలను నివారించి ప్రతి ఇంటా ఆనందం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. ప్రజలంతా ఉత్సాహభరితంగా, సుఖసంతోషాలతో వేడుకలను జరుపుకోవా లని కోరుతూ, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టి గణపతు లను ప్రతిష్ఠించి ఆచార విశ్వాసాలతో పూజించాలని సూచిం చారు. జిల్లా ప్రజల జీవితాల్లో ఈ పండుగ కొత్త వెలుగులు నింపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు రూరల్ మండలం నేసనూరు మరియు తిరుమలకుప్పం గ్రామపంచాయతీల నందు రేషన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య పంపిణీ చేసారు. గతంలో వైకాపా ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోతో లబ్దిదారుల ఫోటోలు లేకుండా ఇవ్వడం జరిగిందని.. ఇప్పుడు ఇస్తున్న స్మార్ట్ కార్డులు పాకెట్ ఫ్రెండ్లీ గా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో పుత్తూరు మండల టీడీపీ అధ్యక్షుడు అరవ బాలాజీ, ప్రధానకార్యదర్శి హేమంత్, పి.ఆర్.మంగళం సింగిల్ విండో ప్రెసిడెంట్ మోహన్ రాజు, డైరెక్టర్ భాస్కర్, టీడీపీ నాయకులు మోహన్, జేసీబీ చిన్నా, హరి, శరవణ, మనోహర్, రమేష్, సురేష్, భాస్కర్, సుబ్బు, ఈశ్వర్ ప్రసాద్, గిరి, సుధాకర్, హరి తదితరులు పాల్గొన్నారు.

బంగారు తిరుచ్చి పై విహరించిన సూర్యనారాయణ స్వామి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మ వారి అనుబంధ ఆలయంలో కొలువైన శ్రీ సూర్యనారాయణ స్వామి వారు మంగళవారం బంగారు తిరుచ్చి పై తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయమిచ్చారు. సూర్యనారాయణ స్వామివారి జన్మనక్షత్రం హస్త నక్షత్రము సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి బంగారు తిరుచ్చి పై కొలువుదీర్చారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న స్వామివారు బంగారు తిరుచ్చి పై కొలువుదీరి నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయప్రదానం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ రమేష్, ఇన్స్పెక్టర్లు సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

విశాలాంధ్ర-పూతలపట్టు: శ్రీ స్వామివారిని దేవస్థానం 2025 వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా మంగళవారం కార్యనిర్వహణధికారి కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, మరియు దేవస్థానం ఈవో పెంచల కిషోర్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం రివ్యూ నిర్వహించడం జరిగింది. తరువాత ఆలయం వద్ద క్యూలైన్లు పార్కింగ్ ప్రదేశాలు అన్నదాన భవనం దగ్గర పర్యటించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర, ఆర్డీవో శ్రీనివాసులు, ఏఈఓలు రవీంద్రబాబు, ఎస్వి కృష్ణారెడ్డి, ధనపాల్, ఎమ్మార్వోలు, అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

మల్లిఖార్జుననాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లిఖార్జుననాయుడు 68వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. మల్లిఖార్జుననాయుడు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో నిర్వహించుకోవాలని వారు కోరుకున్నారు. కాగా గుడ్లూరు మల్లిఖార్జుననాయుడు జన్మదినం పురస్కరించుకుని ఎంజీఎం ఆస్పత్రిలో తిరుపతి ఎస్వీఎస్ చారిటబుల్ ట్రస్టు వారి సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎంజీఎం గ్రూప్ తరపున ఇప్పటి వరకు 26పర్యాయాలు రక్తదాన శిబిరం నిర్వహించినట్లు ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. ఇక రెడ్ క్రాస్ సంస్థ, ఎంజీఎం ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో... ఎంజీఎం ఆస్పత్రికి వచ్చే వచ్చే ప్రతి ఒక్కరికీ... డాక్టర్ కన్సెల్టేషన్ సేవలు కూడా పూర్తి ఉచితంగా అందించామన్నారు. అలాగే ఎముకల పటుత్వ పరీక్షలు దాదాపు 200 మందికి ఉచితంగా చేశామని ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ తెలిపారు. ఈ జన్మ దిన వేడుకల్లో ఎంజీఎం గ్రూప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

29 నుండి అగస్తీశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణవనంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ మరగదవల్లీ సమేత అగస్తీశ్వరస్వామివారి ఆలయంలో ఆగస్టు 29 నుండి 31వ తేదీల్లో పవిత్రోత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. ఇందుకోసం ఆగస్టు 29వ తేదీ సాయంత్రం విఘ్నేశ్వర స్వామివారి పూజ, యాగశాల పూజ, అంకురార్పణ నిర్వహిస్తారు. ఇందులోభాగంగా ఆగస్టు 30న ఉదయం యాగశాల పూజ, పూర్ణాహుతి, సాయంత్రం యాగశాలలో పవిత్రోత్సవాలకు పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. అదేవిధంగా ఆగస్టు 31న ఉదయం పూర్ణాహుతి, పట్టుపవిత్రాల సమర్పణ నిర్వహిస్తారు.

ఆలయ ప్రాశస్త్యం : ఆలయ చరిత్రను పరిశీలిస్తే నారాయణవనం ప్రాంతాన్ని పరిపాలించిన శ్రీ పద్మావతీదేవి తండ్రి అయిన శ్రీ ఆకాశ మహారాజు పితామహులు ఈ ఆలయాన్ని నిర్మించినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ శ్రీ అగస్తీశ్వరస్వామివారు స్వయంభువుగా వెలిశారు. స్వామివారి లింగాకారానికి పీఠభాగం అనగా పానవట్టాన్ని అమర్చి వేద ఆగమశాస్త్ర ప్రకారం శ్రీ అగస్త్య మహర్షులవారు ప్రతిష్ఠ చేసి పూజించినందువల్ల స్వామివారికి అగస్తీశ్వరస్వామి అని పేరు వచ్చింది.

గుంతలు పూడ్చినందుకు అధికారులకు ధన్యవాదాలు

- సిపిఐ సర్దార్ శివకుమార్

విశాలాంధ్ర- ఏర్పేడు : మండల పరిధిలోని వికృతమాల పంచాయితీ టిసియల్ కంపెనీ సర్కిల్ దగ్గర నుండి పాపానాయుడుపేట వరకు రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని సిపిఐ పార్టీ గా డిమాండ్ చేయడం జరిగింది.ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి గుంతలుపడ్డ దగ్గర రోడ్ల మరమ్మత్తుల పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి సర్దార్ శివకుమార్ గుంతలు పడిన రోడ్లను సందర్శించి ప్రస్తుతం బాపూజీ స్కూల్ దగ్గర నుండి పాపానాయుడుపేట వరకు గుంతలు పూడ్చడం జరిగిందన్నారు. మిగిలిన పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరగా ఆర్ అండ్ బి అధికారులు మిగిలిన గుంతలు పడిన రోడ్లను పూర్తి చేస్తామని తెలియజేయడం జరిగిందని తెలియజేశారు. ప్రజా ప్రతినిధులకు, జిల్లా కలెక్టర్‌కి మరియు ఆర్ అండ్ బి అధికారులకు ఈ సందర్భంగా ఏర్పేడు సిపిఐ మండల కార్యదర్శి సర్దార్ శివకుమార్, ప్రజలు అభినందనలు తెలిపారు.

స్వామివారి నిత్య అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-పూతల పుట్టు: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి నిత్య అన్నదానానికి విరాళం - 1,00,116 రూపాయలు, (చెక్కు) దాత - బాబు, బెంగళూరు వాస్తవ్యులు, శ్రీ స్వామివారి నిత్య గో సంరక్షణ ట్రస్ట్ విరాళం - 3 లక్షలు రూపాయలు, దాత - మాధవి వారి కుటుంబ సభ్యులు కైకలూరు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపరింటెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు ఉన్నారు.

మంగళపల్లి పాఠశాలకు 'యూఎస్ఏ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు'

పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం..

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మంగళ విద్యావాణి మాసపత్రికను నిరంతరం ప్రచురించడం ద్వారా యూఎస్ఏ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు రాజ్యలక్ష్మి, పూర్వ ప్రధానోపాధ్యాయురాలు ఏపీ లలిత, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాథ్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు గణిత అవధాని హెచ్. అరుణ శివప్రసాద్, పాఠశాల సిబ్బంది ఈ అవార్డును పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ చేతుల మీదుగా అందుకున్నారు. మాసపత్రికకు డోనర్‌గా ఉన్న ధరణి ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొని, భవిష్యత్తులోనూ మాసపత్రికకు కావలసిన ఖర్చును భరించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతంలోని పాఠశాలలో 35 సంచికలను నిరంతరంగా విడుదల చేయడం ద్వారా యూఎస్ఏ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు సాధించడం విశేషం. ఒక పాఠశాల కృషిని ప్రపంచస్థాయి గుర్తింపు పొందడం గర్వకారణం" అని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పిల్లారప్ప, భారతి, రవీంద్రరెడ్డి, రమాదేవి, అమర్నాథ్ రెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పాపుదేశ జయంతి, సుధాకర్, విజయ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి అంతా సిద్ధం

– ఏర్పాట్లు పర్యవేక్షించిన కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర -తిరుపతి :వినాయక సాగర్‌లో నిమజ్జనానికి జరుగుతున్న అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. వినాయక సాగర్ లో జరుగుతున్న ఏర్పాట్లను పోలీస్, నగరపాలక సంస్థ, తుడా అధికారులతో కమిషనర్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జనానికి వినాయక సాగర్ లో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పిల్లలు పెద్దలు అందరూ వచ్చి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా నిమజ్జనం చేసేందుకు తగు చర్యలు చేపడుతున్నామని అన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే వారందరూ ఆన్లైన్లో దర ఖాస్తు చేసుకుంటే ఆయా మార్గాల్లో రద్దీ లేకుండా, సాగర్ వద్ద సాఫీగా నిమజ్జనం చేసేందుకు వీలుం టుందని అన్నారు. విగ్రహాల నిమజ్జనానికి క్రేన్లు ఏర్పాటు చేస్తున్నామని, గజ ఈతగాళ్లు అందు బాటులో ఉంచామని అన్నారు. తెప్పలను కూడా పరిశీలించాలని అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, మానిటర్ల ద్వారా సిబ్బంది నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అన్నారు. నిమజ్జనానికి వచ్చే వారు సూచించిన మార్గాల్లో వచ్చి వెళ్లాలని అన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని చవితి వేడుకలు విజయవంతం చేయాలని అన్నారు. ప్రజలందరూ అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా ఈఈ రవీంద్ర, డీఎస్పీ భక్తవత్సలం, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈలు రమణ, లలిత, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, నిమజ్జన కమిటీ చైర్మన్ సామంచి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌చే స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - చంద్రగిరి : మంగళవారం మధ్యాహ్నం చంద్రగిరి మండలం తొండవాడ లింగాలగుంట ఎస్టీ కాలనీలో నివసిస్తున్న భూదేవమ్మ, నారాయణమ్మ, గంగాదేవి ఇతరత్రా కాలనీవాసులకు జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్ తో కలిసి స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాలనీవాసులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో చౌక దుకాణాల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకులు పొందుట కోసం స్మార్ట్ రైస్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయనితెలిపారు. స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తూ అక్కడున్న కాలనీవాసులకు పెన్షన్, రేషను సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు గ్రామ సచివాలయ సిబ్బంది, వీఆర్వో, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ, అంతర్జాతీయ క్రీడలలో సత్తా చాటాలి

క్రీడలతో రాష్ట్రం, దేశం గర్వించేలా కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: జోనల్ పోటీల్లో విజేతలైన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని విజేతలుగా నిలిచి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సూచించారు. తిరుపతి ఎస్వి ఆర్ట్స్ కళాశాలలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి అమరావతి ఛాంపియన్షిప్ కప్ ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.తక్కువ సమయంలోనే ఈనెల 24 నుంచి 26 వరకు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారు ఒలింపిక్స్, కామన్వెల్త్, నేషనల్ గేమ్స్‌లో పాల్గొని దేశం గర్వించేలా కృషి చేయాలని సూచించారు. క్రీడాకారులు శ్రమించి తగు ప్రణాళికలు రచించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త క్రీడా పాలసీని ప్రవేశపెట్టి క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తోందని వివరించారు. ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, హాకీ, కబడ్డీ, కోకో, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించామని, అన్ని జోన్ల నుండి ప్రతిభావంతులు పాల్గొన్నారని తెలిపారు. క్రీడాకారులకు వసతి, రవాణా, భోజన సదుపాయాలు కల్పించామన్నారు.

తుమ్మలగుంటలో స్మార్ట రేషన్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని చెప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు తుమ్మలగుంట గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ బిరుదాల భాస్కర్ రెడ్డి, తుమ్మలగుంట గ్రామ కమిటీ అధ్యక్షుడు పార్లపల్లి భరత్ కుమార్ రెడ్డి లు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా బిరుదాల భాస్కర్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డిలో మాట్లాడుతూ... ఆధునిక సాంకేతికతతో రూపుదిద్దుకున్న ఈ స్మార్ట్ కార్డులు పారదర్శకంగా, వేగవంతంగా పథకాల లబ్ధి అందించడంలో కీలకంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలందరికీ సకాలంలో ప్రభుత్వ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తుమ్మలగుంటలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. స్మార్ట్ కార్డులు అందుకున్న ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, ఇకపై రేషన్ సరఫరా సులభతరం అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం తమ కోసం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలలో ఇది ముఖ్యమైందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలగుంట వీఆర్వో రమేష్, పంచా యతీ కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ యన్. సుబ్బరామి రెడ్డి, ఎంపి టిసి వై. బుజ్జమ్మ, ఉప సర్పంచ్ బిరుదాల గోపాల్ రెడ్డి, రేషన్ షాప్ డీలర్ యస్. శ్రీధర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కూటమి నాయకులు ఓ.కేశవులుశెట్టి, యస్. వెంకటేశ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించండి

విశాలాంధ్ర – చిత్తూరు : పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని నగర మేయర్ ఎస్ అముద పిలుపునిచ్చారు. మంగళవారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో ప్రజారోగ్య విభాగం పర్యావరణ కార్యదర్శులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా. పి.లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ. ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణహితంగా మట్టితో చేసిన వినాయక విగ్రహాలను వినియోగించాలన్నారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ నగర ప్రజలు వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, మట్టి విగ్రహాలను పూజకు వినియోగించాలని కోరారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి కట్టమంచి చెరువు వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ కార్యదర్శులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది సేవలు అభినందనీయం

-ఎంపిడిఓ పురుషోత్తం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ఇటీవల బదిలీల పై వెళ్లిన సచివాలయ సిబ్బంది సేవలు అభినందనీయమని ఎంపిడిఓ పురుషోత్తం అన్నారు.మంగళవారం మండలం లోని కొమరగుంట సచివాలయం పరిధిలో ఇనాంకొత్తూరు పంచాయతీ భవనం లో ఇటీవల బదిలీ పై వెళ్లిన సచివాలయం సిబ్బందికి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఉద్యోగుల కు బదిలీలు అనేవి సహజమని వెళ్లిన చోట కూడా ఉన్నతంగా పనిచేసి మంచిపేరు తీసుకురావాలని కోరారు. అనంతరం సిబ్బందికి స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో దుశ్శాలువాతో సన్మానించి చిరు కానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కటారి మమత,ద్రాక్షయని,ఎంపిటిసి సభ్యులు మునిచంద్రా రెడ్డి,టిడిపి నాయకులు కటారి మోహన్ రెడ్డి,పంచాయతీకార్యదర్సులువరలక్ష్మి,బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

తిరుపతిలో జాబ్ మేళా

400కి పైగా ఉద్యోగాలకు అవకాశం

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుపతిలో నిరుద్యోగ యువతీ, యువకుల కోసం భారీ జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీ (శనివారం) ఉదయం 8 గంటల నుంచి బాలాజీ కాలనీలోని ఎస్విసిసి డిగ్రీ కళాశాలలో ఈ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆర్.లోకనాథం వెల్లడించారు. శ్రీ సిటీ, తిరుపతి, చెన్నై ప్రాంతాలకు చెందిన 12 బహుళజాతి కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటున్నాయని, ఈ సంస్థల్లో వివిధ విభాగాల్లో 400కి పైగా ఉద్యోగాలు భర్తీ చేయనున్నారని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు అర్హులని, ఆసక్తి గల వారు ముందుగానే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లింక్ : https://naipunyam.ap.gov.in/user-registration ఆగస్టు 29 రిజిస్ట్రేషన్ చివరి తేదీ అని తెలిపారు. స్పాట్ రిజిస్ట్రేషన్ సదుపాయం కూడా అందుబాటులో ఉంటుందని ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ఆధార్ ఓటిపి ద్వారా ట్రైనీ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని, ప్రొఫైల్ లాగిన్ అయ్యి కంపెనీలకు అప్లై చేసి అడ్మిట్ కార్డు తెచ్చుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. మరిన్ని వివరాలకు 7993024898, 9988853335 నంబర్లను సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో తెలియజేశారు తెలిపారు.